నూతన వధూవరులకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆశీర్వాదం

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నాగారం, నవంబర్ 19: నాగారం మండలం ఫణిగిరిలోని ఆనంద గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య కుమారుడు భగవాన్ కుమార్ వివాహ రిసెప్షన్‌కు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

విద్యార్థులకు జ్ఞానం అందించిన పేట గ్రంథాలయం

- సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

సూర్యాపేట టౌన్, నవంబర్ 19: ఐదు పుస్తకాలతో ప్రారంభమైన సూర్యాపేట జిల్లా గ్రంథాలయం నేడు వేల పుస్తకాలతో ఎంతోమంది పేద విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తోందని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణశ్రీనివాస్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిన సూర్యాపేట గ్రంథాలయ అభివృద్ధికి ప్రధాన కారణం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నాడు పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి తన సొంత నిధులు రూ.15 లక్షలు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల హెచ్ఎం పద్మ, స్ఫూర్తి, లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు శ్రీదేవి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో పని భారం తగ్గించాలి : సీఐటీయూ

సూర్యాపేట అర్బన్, నవంబర్ 19: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పని భారం తగ్గించడంతో పాటు అధికారుల వేధింపులను నిరోధించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని డిపో ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. అత్యవసర సమయాల్లో ఉద్యోగులకు సెలవులు మంజూరు చేయకుండా అధికారులు వేధింపులు గురి చేస్తున్నారని, వీటిని నివారించాలని అన్నారు. మహిళలకు ప్రత్యేక సెలవులు, డ్యూటీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చెరుకు యాకలక్ష్మి, బత్తుల సుధాకర్, గుండు రమేష్, శ్రీనివాస్, వీరస్వామి, ప్రసాద్, మల్లయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మూత్ర విసర్జనను నివారిద్దాం

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి, అధికారులు

పెన్‌పహాడ్, నవంబర్ 19: ప్రపంచ టాయిలెట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అనంతారం గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి పాల్గొని బహిరంగ మల, మూత్ర విసర్జన వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అలాగే నాగులపహాడ్, నారాయణగూడెం గ్రామ పంచాయతీలను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో సంజీవ, ప్రత్యేక అధికారి రాజు, పంచాయతీ కార్యదర్శి దివ్య భారతి, సోమయ్య, బేగం, సబిత, జహంగీర్, వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

- ఎంఈవో చత్రునాయక్

గరిడేపల్లి, నవంబర్ 19: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన సాగించాలని ఎంఈవో పానుగోతు చత్రునాయక్ అన్నారు. మండలంలోని కొత్తగూడెం, రంగాపురం ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించి మౌలిక వసతులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, సకృ, లక్ష్మయ్య,రాజశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు శోభారాణి, సుగుణ, సీఆర్పీలు అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలు కలియదున్నాలి

కోదాడ రూరల్, నవంబర్ 19: రైతులు పంట పొలాల్లోని వరి కొయ్యలను తగులబెట్టకుండా కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుందని మండల వ్యవసాయాధికారి పాలెం రజని అన్నారు. మంగళవారం మండల పరిధి పలు గ్రామాల్లో రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దున్నే ముందు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే వరి కొయ్యలు, గడ్డిమొక్కలు తొందరగా కుళ్లిపోయి ఎరువుగా మారుతుందని. పంటల దిగుబడి పెరుగుతుందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి

★S స్వప్న భర్త : రవికుమార్, R/o. ఫ్లాట్ నెం18, పద్మానగర్, నల్లగొండ టౌన్ & జిల్లా. నాకు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 1633/2021 గలది నేను నల్లగొండలోని రామగిరి యందు ప్రయాణిస్తుండగా పోయినది. దొరికిన వారు సంప్ర॥ 78930 14705.

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777190 | తొలుపునూరి : 9182777630

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, నవంబర్ 19: నిపుణులు అందించే సూచనలు, సలహాలు పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులు అధిక లాభాలు పొందాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. మంగళవారం దురాజ్‌పల్లిలోని బ్రాహ్మణ సదన్‌లో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ సాగు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని మంచి దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ పంట సాగు చేసే విధంగా రైతులను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ శాఖలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, ఆగ్రోనామిస్ట్ సుబ్బారావు, పతంజలి డీజీఎం యాదగిరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన..

మునగాల మండలం మాధవరంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ నిర్వహిస్తున్న నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. నర్సరీకి ఇతర దేశాల నుంచి వచ్చే మొక్కల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యనారాయణ

- ఆర్డీవో సూర్యనారాయణ

కోదాడ రూరల్, నవంబర్ 19: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలని ఆర్డీవో సీహెచ్. సూర్యనారాయణ అన్నారు. మంగళవారం కోదాడలోని ఎంఎస్ కళాశాలలో నిర్వహించిన నూతన ఓటరు నమోదు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు సేవ చేసే ప్రభుత్వాలను ఎన్నుకునేందుకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, గంగాధర్, అధ్యాపకులు శ్రీనివాస్, విజయ్‌భాస్కర్, రహీం, వీరస్వామి, మైనోద్దీన్, వెంకట్‌రెడ్డి, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు రేషన్ డీలర్లపై కేసు నమోదు

చిలుకూరు, నవంబర్ 19: ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచిన ఇద్దరు డీలర్లపై కేసు నమోదైంది. వివరాలిలా ఉన్నాయి.. చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన రేషన్ డీలర్లు ఓరుగంటి లక్ష్మీనరసింహారావు, గజ్జి సువర్ణ లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి రేషన్ షాపులోని మరో గదిలో నిల్వ ఉంచారు. విశ్వసనీయ సమాచారం మేరకు చిలుకూరు పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇవ్వడంతో కోదాడ సివిల్ సప్లై ఆర్ఐ కృష్ణారెడ్డి విచారణ నిర్వహించారు. లక్ష్మీనరసింహారావు ఇంట్లో 30 క్వింటాళ్లు, సువర్ణ ఇంట్లో 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం దొరికినట్లు వెల్లడించారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దొరికిన బియ్యాన్ని గ్రామంలో మరో డీలర్‌కు అప్పగించినట్లుగా పేర్కొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి : ఏడీఏ

నడిగూడెం, నవంబర్ 19: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ ఎల్లయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతులు ముందుగానే ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 శాతం తేమ ఉండేటట్లుగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరతో పాటు బోనస్‌ను కూడా పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి దేవప్రసాద్, ఏఈవో రేణుక, ఉప్పయ్య, మంజుల పాల్గొన్నారు.

కేంద్రాలను పరిశీలించిన ఏవో

అనంతగిరి: కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి అందె సతీష్ అన్నారు. మండలంలోని కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. ఏఈవోలు అన్వేష్, మహేశ్వరి, వినోద్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

నూతనకల్, నవంబర్ 19: రోడ్డు పనుల్లో నాణ్యత పాటించి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఈఈ మాధవి అన్నారు. మంగళవారం నూతనకల్-యడవెల్లి రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని, పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈఈ వెంట ఏఈ యల్లయ్య, ఇమ్మారెడ్డి మహేష్ తదితరులు ఉన్నారు.

23న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

అర్వపల్లి, నవంబర్ 19: నల్లగొండలో ఈ నెల 23న నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య అన్నారు. అర్వపల్లిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్కల సురేందర్, కోశాధికారి నరసింహ, ప్రధాన కార్యదర్శి వెంకన్న, సరస్వతి, పద్మ, కృష్ణయ్య, వెంకటమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభం

బీమ్లా తండాలో విరిగి రోడ్డుపై పడిన స్తంభం

- తృటిలో తప్పిన ప్రమాదం

మఠంపల్లి, నవంబర్ 19: మండల పరిధిలోని బీమ్లాతండాలో విద్యుత్ స్తంభం విరిగి నడిరోడ్డుపై పడింది. అయితే, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే స్తంభం విరిగిపోయిందని గ్రామస్తులు ఆరోపించారు. పాత విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని, దానిని మార్చాలని పలుమార్లు సంబంధిత విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. స్తంభం విరిగి అటుగా వెళ్తున్న ముగ్గురిపై పడిపోతుండగా తప్పించుకున్నారని వెల్లడించారు.

ప్రజా సంఘాల నాయకులను విడుదల చేయాలి

మఠంపల్లి, నవంబర్ 19: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీల ఏర్పాటును వ్యతిరేకిస్తూ నిరసనలు తెలుపుతున్న గిరిజనులను పరామర్శించేందుకు వెళ్లిన ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం హేయమని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారిని తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేటి నుంచి పేట మార్కెట్‌లో యథావిధిగా కొనుగోళ్లు

సూర్యాపేట టౌన్, నవంబర్ 19: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలు, కార్మికుల రేట్ల విషయమై చర్చలు జరిపేందుకు ఈ నెల 18, 19 తేదీల్లో మార్కెట్‌కు సెలవు ప్రకటించిన విషయం తెలిసిందే. చర్చలు సఫలం కావడంతో బుధవారం నుంచి యథావిధిగా మార్కెట్‌లో కొనుగోళ్లు జరపనున్నట్లు మార్కెట్ కార్యదర్శి సంతోష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అదనపు జూనియర్ సివిల్ జడ్జి బాధ్యతల స్వీకరణ

రవళి

సూర్యాపేట లీగల్, నవంబర్ 19: సూర్యాపేట కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన ప్రశాంతి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో నూగురి అపూర్వ రవళి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రవళి మిర్యాలగూడ కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేశారు.

బావిలో పడి మహిళ మృతి

చివ్వెంల, నవంబర్ 19: బావిలో పడి మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని ఐలాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కూసోజు లావణ్య (32) అనే మహిళ మంగళవారం తన భర్త బాలకృష్ణతో కలిసి పొలంలో వరి కొయ్యకాళ్లు తగులపెట్టడానికి వెళ్లింది. చుట్టూ పొగ కమ్ముకుపోవడంతో బావిని గమనించక కాలు జారి అందులో పడిపోయింది. దూరంగా ఉన్న భర్త గమనించి స్థానికులను పిలవగా వారు వచ్చి బయటకు తీశారు. అయితే, అప్పటికే ఆమె మృతిచెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 99 మందిపై కేసు

పాలకవీడు, నవంబర్ 19: విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు పాలకవీడు మండల విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. విద్యుత్ విజిలెన్స్ అధికారి డీఈ స్వామి నేతృత్వంలో మండలంలోని అన్ని గ్రామాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించగా మీటర్లు లేకుండా విద్యుత్‌ను వినియోగిస్తున్న 99 మందిని గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

చింతలపాలెం, నవంబర్ 19: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న శశికుమార్ అనే విద్యార్థి ఎస్జీఎఫ్ జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శశికుమార్‌కు శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు ఉస్మాన్‌ను మంగళవారం సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరావు, శ్రీనివాసచారి, సురేష్, శ్రీనివాస్, పద్మావతి, ఫాతిమా, జ్యోతి, సరిత, విజయ, సీఆర్పీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పనుల పరిశీలన

చింతలపాలెం, నవంబర్ 19: మండలంలోని కిష్టాపురం పునరావాస గ్రామంలో రామాలయ నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ అధికారులు ఉన్నారు.

24న గొర్రెలు, కోళ్ల పెంపకంపై శిక్షణ

గరిడేపల్లి, నవంబర్ 19: హైదరాబాద్‌లోని రైతునేస్తం కార్యాలయం ఆవరణలో రైతు నేస్తం ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 24న గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకంపై ఒకరోజు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రైతునేస్తం ఫౌండేషన్ చైర్మన్ యడవల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోషణలో మెళకువలు, జీవాల్లో వ్యాధుల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.

ఆటలతో మానసికోల్లాసం

టెన్నిస్ కోర్టును ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎస్పీ

సూర్యాపేట టౌన్, నవంబర్ 19: ప్రతిరోజు ఆటలు ఆడితే మానసికోల్లాసం కలుగుతుందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన టెన్నిస్ కోర్టును ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌తో కలిసి మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, సీఐ సురేందర్‌రెడ్డి, ఆర్ఐ నారాయణరాజు, ఆర్ఎస్సైలు, ఎస్సైలు పాల్గొన్నారు.

దివ్యాంగులను క్రీడల్లో ప్రోత్సహించాలి

దివ్యాంగుల క్రీడలను ప్రారంభిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు

సూర్యాపేట, నవంబర్ 19: క్రీడలు దివ్యాంగులకు ఆత్మవిశ్వాసం, మనోధైర్యాన్ని కలిగిస్తాయని జిల్లా మహిళ, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి నర్సింహారావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దివ్యాంగులకు చెస్, క్యారం, రన్నింగ్, షార్ట్‌పుట్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులను క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి డిసెంబర్ 3న బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన సభ కరపత్రం ఆవిష్కరణ

నాగారం, నవంబర్ 19: డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మాలల సింహగర్జన సభ కరపత్రాన్ని మాలమహానాడు సూర్యాపేట జిల్లా కో-కన్వీనర్ గంట యాకోబు, నాగారం మండల అధ్యక్షుడు పెరమాళ్ల జాన్‌వెస్లీ మంగళవారం నాగారంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు గంట సందీప్, తిరుమలగిరి మున్సిపల్ అధ్యక్షుడు గంట లక్ష్మణ్, మద్దెల ప్రభుదాస్, వంపు అమృతం, గోరంట్ల లక్ష్మయ్య, ఎలుక కృష్ణ, జక్కుల రాజు, ఏరు ఏసేపు, ముల్క కరుణాకర్, భూర్గుల ఎల్లయ్య, గొడిశాల అనిల్, మెట్టు వెంకన్న, ప్రసాద్, నీరుడు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

సూర్యాపేట టౌన్, నవంబర్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలన్నారు. ప్రమాదాలకు గురై చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ.లక్ష చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు. బెల్టుషాపులను పూర్తిగా నిషేధించి, కల్లులోని పోషకాలను, ఔషధ గుణాల గురించి ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. 50 ఏళ్లు నిండిన ప్రతి గీత కార్మికుడికి చేయూత పథకం ద్వారా రూ.5 వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, సభ్యులు అబ్బగాని బిక్షం, ఉయ్యాల నగేష్, జెర్రిపోతుల కృష్ణ, బట్టిపెల్లి నాగమల్లయ్య, మండవ సైదులు, అబ్బగోని కాశయ్య, దోనేటి పిచ్చయ్య, మట్టపల్లి సిద్ధయ్య, బెల్లంకొండ ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నృసింహుని నిత్య కల్యాణం

నృసింహుడి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, నవంబర్ 19: మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం నృసింహుడి నిత్యకల్యాణం అర్చకులు వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత మండపంలో కల్యాణం నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో నవీన్ పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయునికి పూజలు

మేళ్లచెర్వు: మండల కేంద్రంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృత అభిషేకాలు, సహస్ర నామార్చనలు, తమలపాకులతో పూజలు జరిపారు. కార్యక్రమంలో అర్చకుడు సుదర్శనం మోహనకృష్ణ, చైర్మన్ శెట్టి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

భక్తులకు అన్నదానం చేస్తున్న చిల్లంచర్ల మిత్ర మండలి సభ్యులు

కోదాడటౌన్, నవంబరు 19: కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం చిల్లంచర్ల హరికిషన్ జ్ఞాపకార్థం చిల్లంచర్ల మిత్రమండలి సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

కోదాడ రూరల్: అన్నదానం మహాదానమని కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఆర్.కె.మూర్తి అన్నారు. పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో గాలి శ్రీనివాసనాయుడు ఆధ్వర్యంలో సన్నిధానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్ర